జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :62 పేజీలు 8 వెల : 5 శనివారం 15 నవంబర్ 2025






## బిఆర్ఎస్ బుల్డోజర్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

అభివృద్ధి కోసమే జనం

కాంగ్రెస్‌ను గెలిపించారు

మంత్రి సీతక్క వ్యాఖ్య

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించు కోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది.

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

2లో..




# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు
- 2047లోగా నంబర్ వన్ ఎనానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం

**విశాఖపట్టణం:** దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి మిగతా 2లో



## నేడు బీహార్.. రేపు బెంగాల్

బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు

జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎఐఎం మాత్రమే

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి



# బీహార్‌లో ఎన్‌డిఎ సునామీ

202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి

ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్

ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ

కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు



## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్




# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం'

ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు

ప్రతిపక్షపార్టీగా కొట్‌ఆడుతూనే ఉంటాం

జూబ్లీహిల్స్ ఓటమిపై

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## మా విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వండి

జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టైయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్‌నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చికి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోఫికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

# బీహార్‌లో ఎన్‌డిఏ సునామి



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామి సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఏ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ
ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు బీహార్..రేపు బెంగాల్

**హైదరాబాద్:** నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన
ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

# రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

## సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్: ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహాకారంతో నిర్దేశించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ముసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం




హైదరాబాద్: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల
ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు
స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్ళు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు.

జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

## కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత (ఐజీలతిబిరజీ) ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. ' కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ఆమె ట్వీట్ చేశారు.

ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్
అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్టాభ్రివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే
బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ల్గ÷ద్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు.

# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్






వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలిపిన ఇమాముల సంఘం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

. ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తీసుకుంటున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా, ఇమామ్‌లు మరియు మౌజన్‌లకు 12 నెలల గౌరవ వేతనం కోసం రూ. 90 కోట్ల నిధులను విడుదల చేసినందుకు గాను, జిల్లా ఇమాముల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలను తెలియజేశారు
ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా ఇమాముల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గారు నిలబెట్టుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి ఎన్ఎండి ఫరూక్చొరవఅభినందనీయంలి
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఎన్నికల హామీని నెరవేర్చడమే కాకుండా, రాష్ట్రంలో మైనారిటీ వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని నిరూపించారని సంఘం నాయకులు తెలిపారు. రూ. 90 కోట్ల నిధుల విడుదల నిర్ణయం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇమామ్‌లు మరియు మౌజన్‌ల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని. ఈ నిధులు వారి జీవన ప్రమాణాలను




మెరుగుపరచడంలో, ముఖ్యంగా వారి కుటుంబ పోషణకు ఎంతో సహాయపడతాయని వారు పేర్కొన్నారు.
"మైనారిటీల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ చాలా మంచిదని. గౌరవ వేతనాల బకాయిలను ఒకేసారి విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఇది రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న ఆదరణను తెలియజేస్తుందని," సంఘం నాయకులు తెలిపారు . ఈ సంక్షేమ చర్యకు గాను మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషిని కూడా ఇమాముల సంఘం ప్రత్యేకంగా అభినందించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నాయకత్వానికి, అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా ఇమాముల సంఘం తెలిపారు . రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల గౌరవాన్ని, ఆర్థిక భద్రతను పెంపొందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రకమైనదని వారు కొనియాడారు.తెలుగుదేశం పార్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి ఎన్ఎండి ఫరూక్లిమైనార్టీ సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు .
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారు ఆదేశించిన మేరకు, ఇమాములకు మరియు మోజోన్లకు రూ. 90 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి,
సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని , ముఖ్యమంత్రిగారి చొరవతో ఇమాములు, మోజోన్ల ఆర్థిక భద్రత కోసం రూ. 90 కోట్ల నిధులను విడుదల చేయడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నిధులు మైనార్టీ వర్గాల సంక్షేమానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫీజ్ ఖాజీ మహమ్మద్ అంజద్ భాష సిద్ధికి , ముఫ్తీ మహమ్మద్ రఫీ సాహెబ్ , మూలాన ఇబ్రహీం సాహెబ్ , హాజీ ఇలియాజ్ సాహెబ్ , మౌలానా అబ్దుల్ రఫీ , హాఫీజ్ మహమ్మద్ ఆజమ్, హాఫీస్ మహమ్మద్ కాజీ మియా
, అలీమ్, హుస్సేన్ , మన్ నూర్ , ఇస్మాయిల్ , జబీబుల్లా మరియు ఇమాములు మరియు మత పెద్దలు ఆలిములు తదితరులు పాల్గొన్నారు



# రోగులకు అన్నదాన కార్యక్రమాం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని రోగులకు అన్నదానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఏర్పాటై నాలుగు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా 150 మంది రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చౌట గంగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ సుజాత, డాక్టర్ రాజ్యలక్ష్మి లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు నిచ్చెనమెట్ల రామయ్య వంకదార శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

స్థానిక ఆసుపత్రి నందు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రజలకు మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ ముఖేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినం జరుపుకుంటామని, ఈ దినోత్సవాన్ని జరుపుకునే ప్రధాన ఉద్దేశ్యం మధుమేహం (డయాబెటిస్) గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడంమరియు నివారణ, నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవడంపై దృష్టిపెట్టడం అని తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం నవంబర్ 14ను ప్రముఖ శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ (కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న వారిలో ఒకరు) పుట్టినరోజుగా గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ ) మరియు అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య 1991నుండి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని.2006 నుండి ఇది అధికారికంగా పాటించ బడుతోందని,.మధుమేహం యొక్క ప్రధాన కారణాలు, రకాలు ప్రధానంగా రెండు రకాల డయాబెటిస్ ఉన్నాయి:టైప్ 1 (జన్యుపరంగా వచ్చే రకం) మరియు టైప్ 2 (జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల వచ్చే రకం).ప్రస్తుత జీవనశైలిలో మార్పులు, జీవన ప్రమాణాలు పెరగడం, అధిక బరువు, సరిపడని వ్యాయామం ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు



ప్రముఖుల సూచనలు మరియు నివారణ మార్గాలు మధుమేహం పూర్తిగా నయం చేయలేక పోయినా, దీన్ని నియంత్రించడానికి జీవనశైలిలో మార్పులు, మంచి ఆహారపు అలవాట్లు అవసరమని తెలిపారు జొన్న రొట్టెలు, పెరుగు, చియా విత్తనాలు, డ్రై ఫ్రూట్స్, తృణధాన్యాలు వంటి ఆహార పదార్థాలు బ్లడ్ షుగర్ నియంత్రణకు సహాయంగా ఉంటాయని తెలిపారు.డాక్టర్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ రోజూ వ్యాయామం చేయడం, బరువును నియంత్రించడం ముఖ్యమైనవనిప్రపంచవ్యాప్తంగా మధుమేహ ఉన్న వారు దాదాపు 17% మంది భారతదేశంలో ఉన్నారని.2019 నాటికి సుమారు 7.7 కోట్లు భారతదేశంలో మధుమేహంతో బాధపడుతుండగా, 2045 నాటికి ఇది 13.4 కోట్లు దాటే అవకాశముందని.ప్రజల్లో అవగాహన పెంపుదల కొరకు ఈ వ్యాధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు చేపడుతున్నాయన్నారు. డయాబెటిస్‌ను నియంత్రించేందుకు ప్రాథమిక నిబంధనలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, తగినప్పుడు వైద్య సలహాలు అనుకరణీయంగా ఉంటాయని తెలిపారు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకు నే చర్యలు తీసుకోవడం అవసరం అని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధిక దాహము ఆకలి ఎక్కువగా ఉండటం అరి కాలి మంటలు తిమ్మిర్లు శరీరం మీద ఫంగల్ ఇన్ఫెక్షన్స్ రావడము అలసట నీరసము శరీరం మీద గాయాలు సరిగా మారకపోవడం తరచూ మూత్ర విసర్జన జననేంద్రియాలపై దురదలు నొప్పులు చూపుమసకబారటం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. సరైన ఆహార నియమాలు పాటించడం ఆహారంలో మార్పులు చేసుకోవడం, క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేసుకోవడం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి వాటి ద్వారా కొంతవరకూ మధుమేహం నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,పి హెచ్ ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 38 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో మైథిలి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు.వారు మాట్లాడుతూ.. ప్రజలు వారి యొక్క పనుల కోసం ఇతర గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్లకుండా వారి గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు నూతన సచివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. పనులు వేగవంతంగా చేసి అతి త్వరలో గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య,ఉపాధి హామీ ఎపిఓ జయరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోలిరెడ్డి,పీరావలీ,కొండారెడ్డి, రోషి రెడ్డి ,వెంకటరామిరెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



చాచా నెహ్రూ కి ఘన నివాళి నెహ్రూసేవలుమరువలేనివి నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి హెడ్మాస్టర్ చాంద్ బాషా అధ్యక్షత వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ చాంద్ బాషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉండాలని,తల్లిదండ్రుల భావాలను పిల్లలను అర్థం చేసుకొని చదివించాలని, బాలికల విద్య ఇంటికి వెలుగుడిస్తుందని సూచించారు. విద్యార్థులు చెడుకు దూరంగా ఉండి ఆదర్శభావాలను అలవర్చుకొని, క్రమశిక్షణతో మెలగాలన్నారు.ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని ప్రపంచ దేశాల్లో మొదటి స్థానంలో నిలపవచ్చన్నారు.నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.మన దేశానికి నెహ్రూ చేసిన సేవలను మరువలేనివని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నాటికలు పలు వేషధారణలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థుల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చారిత్రాత్మక విజయం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన సాగర్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చారిత్రాత్మక విజయం.తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశానుసారం వనపర్తి జిల్లా కేంద్రంలో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ , 24658 ఓట్ల భారీ మెజార్టీ తో గెలవడం యావత్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయం రావడం కాంగ్రెస్ పార్టీ నాయకులలో కార్యకర్తల్లో ఆనందోత్సవాలు జరుపుకున్నారు.పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య గారు మాట్లాడుతు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ ని గెలిపించిన సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సంక్షేమ ఫలాలే నవీన్ యాదవ్ గెలుపుకు నాంది పలికాయని మునుముందు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు మరెన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తుందని తెలియజేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూలి
లిఒక బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గారు భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన నడుస్తున్నారని మరోసారి తేట తెల్లం అయిందని అన్నారు బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన నేడు తగిన బుద్ధి వచ్చేలా ప్రజలు తీర్పు చెప్పారు అని అన్నారు ఇకనైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు నవీన్ యాదవ్ గారి విజయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా ఊపు అందుకున్నది అని బీసీ బిడ్డ అయిన నవీన్ యాదవ్ గారికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతున్నాం రానున్న స్థానిక సంస్థలలో ఇదే ఉత్సాహంతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్ సాగర్



మాట్లాడుతూ
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీ అభ్యర్థులు ముందుగానే ప్రకటించి కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి లేదని విమర్శించిన విషయాన్ని గుర్తు చేస్తూ టిఆర్ఎస్ పార్టీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాగంటి సునీత ని బిజెపి పార్టీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దీపక్ రెడ్డి గారిని ఎన్నికలలో నిలిపింది కానీ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కు చెందిన నవీన్ యాదవ్ ని నిలబెట్టి బీసీల పక్షాన నిజమైన పక్షపాతి అని మరోసారి రుజువు చేస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా ఊహించని భారీ మెజార్టీ 24,658 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గారిని గెలిపించడం జరిగిందని పదేళ్ల బిఆర్ఎస్ పాలనాల్లో పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అదేవిధంగా సన్నబియ్యాన్ని ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి చెందుతుందని సంక్షేమ ఫలాలు అందుకున్న బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచి ఇంత భారీ విజయ అందించినందుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ప్రతిపక్ష నాయకుడైన కేటీఆర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పరిపాలనకు రెఫరండంగా ఉంటుందని బి ఆర్ఎస్ వైపే
ప్రజలు ఉన్నారని తెలిపారు కానీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు కర్రు కాల్చి వాతపెట్టినట్టుగా కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని అందించరాని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్ గారు పట్టణ వర్కింగ్
ప్రెసిడెంట్ కదిరి రాములు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం డి బాబా పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్ కోళ్ల వెంకటేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు రావు మన్యం యాదవ్ జానంపేట నాగరాజు వనపర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ గారు వనపర్తి జిల్లా ఎన్ఎస్యూఐ మాజీ అధ్యక్షులు రోహిత్ గోపాల్పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి గారు అబ్దుల్లా మాజీ సర్పంచులు గజ్జల గోవర్ధన్ సిరివాటి సురేష్ కృష్ణయ్య యాదవ్
చీర్ల రాజేష్ బాలరాజు పిట్టల శ్రీను సత్యం గారు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ పిట్టల శ్రీను రాంబాబు రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం బాలల దినోత్సవ వేడుకలు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



శుక్రవారం భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు బాల అకాడమీ పాఠశాల, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సంయుక్తంగా బాల అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యురాలు డాక్టర్ నాగమణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగం కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాల అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలల సృజనాత్మక శక్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ,పాఠశాల యాజమాన్యాలపై,
అధ్యాపకులపై ఉన్నదని గుర్తు చేశారు. బాలలు గొప్ప జీవిత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం పట్టుదలతో, అంకితభావంతో, సమయపాలన పాటిస్తూ, నిరంతర కృషి చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో పాఠశాలలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డాక్టర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ బాలలు చదువుతోపాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం అవసరమన్నారు. అనంతరండాక్టర్ సునీత మాట్లాడుతూ బాలలు క్రమశిక్షణతో మెలుగుతూ, తోటివారిపట్ల స్నేహభావం కలిగి అవసరమైనప్పుడు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలన్నారు.డాక్టర్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు
మొబైల్ ఫోన్ గేమ్స్ కు, హానికరమైన చిరు తిండ్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని కోరారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని బాలల హక్కులపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీ విజేతలకు నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం తరపున బహుమతులు అందజేశార ఈ కార్యక్రమంలో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 72వ అఖిలభారత సహకార వారత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన సొసైటీ చైర్మన్- ఏ.షహబుద్దీన్

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము కార్యాలయం దగ్గర 72 వ అఖిల భారత సహకార వారోత్సవం వారోత్సవాలను చైర్మన్ ఏ.షహబుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట కార్యాలయం ముందు ది ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్- ఎ.షహబుద్దీన్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘము చైర్మన్ ఏ.షహబుద్దీన్ మాట్లాడుతూ సహకార సంఘము నుండి అందించు అన్ని సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. అదేవిధంగా రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు , ఆత్మకూరు బ్రాంచి మేనేజర్- ఎస్.మహమ్మద్ రసూల్, సొసైటీ సిబ్బంది మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పాములపాడులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం- ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



పాములపాడులోని, గ్రంథాలయం శాఖ కార్యాలయంలో, గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం పురస్కరించుకుని ఈరోజు బాలల దినోత్సవం,భారతదేశపు తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి- ఇ.వి.నాగలక్ష్మి దేవి పూలమాలవేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధి కారిణి ఈ.వి. నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం- నిజాముద్దీన్, ఆయుర్వేద వైద్యురాలు- డి.సావిత్రి మరియు పాఠకులు రవి, పరమేష్ ,వీరన్న మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయాధికారి సి. వి.కృష్ణారెడ్డి తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

### బాలల దినోత్సవ వేడుకలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, డిపిఓ వినోద్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు.
జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశు గృహ, నిషన్ బాలసదనం పిల్లలు మరియు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శన తో అలరించారు. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు ఆలకించారు. బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకుని వారికి చిన్నారులు అంటే అమితమైన ఇష్టం సందర్భంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవాలనీ రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ సేఫ్టీ గా ఉండాలంటే మీరు సమాజం లో అసభ్యంగా ప్రదర్శించే ప్రక్రియలను గుర్తించేలా పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ ల గూర్చి తెలపాలని అధికారులకు తెలిపారు. మీ పాఠశాల, గురుకుల, సమాజంలో కానీ ఎక్కడ ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. చైల్డ్ కేర్ సెంటర్ లో ఉంటున్నామని బ్యాడ్ ఫీలింగ్ ఉండకుండదనీ మీ కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలు ప్రోత్సాహం వారి సహకారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. రోజు సమాజం లో జరిగే విషయాలు తెలుసుకోవడం కోసం న్యూస్ పేపర్స్, పలువురు పుస్తకాలు చదవాలనీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ పలు భాషలు, చుట్టు పరిసరాలలో జరుగుతున్న విషయాలు నేర్చుకోవాలని నా యొక్క విజ్ఞప్తి. సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా బయట విషయాలు సైతం నేర్పించాలని ప్రతి అధికారికి తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితలో ఎలా ఉండాలనుకుంటున్నారో ఒక కల ఉండాలనీ. ఆ కలనుసాకారం చేయడంకోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మేము కూడా క్విజ్, పేపర్స్, బయట కాంపిటీషన్ అన్ని చూసుకుంటూ చదువుకుని ఈ స్థాయికి వచ్చాము. ఆ భద్రత భావంతో ఉండకుండదు సమాజంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి పేరు, లక్ష్యాన్ని చేరుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ.అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలు ఆటలు బాగా ఆడాలనీ మంచి ఆహారాన్ని కడుపునిండా తినాలని, మంచిగా నిద్రపోవాలనీ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా చదవాలని తెలిపారు.అనంతరం బాలికల సంరక్షణకు సంబంధించిన పలు పోస్టర్ లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో గల నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్ హాజరై విద్యార్థులకు పలు విలువైన సందేశాలను తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.అనంతరం నోవి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్ కు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు పలువురు సాంస్కృతిక,నృత్య,ఆట పాటలతో అలరించారు.అదేవిధంగా తుగ్గలిలోని గల సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాల బాలికల ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పాఠశాల యందు ఆటల పోటీలను నిర్వహించారు.ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

రాయచోటి, నవంబర్ 14: (ఉదయం ప్రతినిధి)



రైతు శ్రేయసే ప్రభుత్వ ధ్యేయమని రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుపల్లి రాంప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ఏర్పడినాటి నుండి ఈ 17 నెలల కాలంలో అన్నదాత సుఖీభవ అందించడం జరిగిందన్నారు.అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సాగునీరు అందించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించి సాగునీ రందే ఎందుకు తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా కరువు ప్రాంతాలైన రాయచోటి, లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గాలకు వెలిగల్లు, శ్రీనివాస్ పూర్ రిజర్వాయర్ల నుండి సాగునీరు అందించి 70 వేల ఎకరాలకు సాగులోకి తేవడమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకొనిందని చెప్పారు. కరువు నేలల్లో వెలిగల్లు శ్రీనివాస్ పూర్ రిజర్వాయర్ నుండి హంద్రీనీవా జలాలను కచ్చితంగా పారిస్తామని స్పష్టం చేశారు .రైతులకు వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అలాగే 90% సబ్సిడీతో రైతులకు డ్రిప్పు పరికరాలు అందించడం జరుగుతుందన్నారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వారి సోదరులు ఆదేశాలు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు రైతు సోదరులకు సబ్సిడీ ఉలవలు పంపిణీ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మండలాలలో పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.ప్రత్యామ్నాయ పంటగా ఉలవ సాగు రైతు సోదరులకు చాలా లాభదాయకంగా ఉంటుందన్నారు రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిరెడ్డి రాంప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం సిబ్యాల గ్రామం లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు రైతు సేవా కేంద్రంలో రైతు సోదరులకు
టిడిపి శ్రేణులతో కలిసి సబ్సిడీ ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు.10 కిలోల
ప్యాకెట్ ను ప్రభుత్వం రైతు సోదరులకు 80 శాతం సబ్సిడీ తో పంపిణీ చేస్తుందన్నారు.కేవలం రైతులు 112 రూపాయలు మాత్రమే చెల్లించి ఉలవలు పొందవచ్చునని వారు పేర్కొన్నారు.రైతులకు మంచి చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బోడిరెడ్డి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి:

### బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవద్దనీ సూచించారు.
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా సంక్షేమ అధికారి సబిత సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి జెసిబిఓ కృపారాణి డి సి పి ఓ పర్వీన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ సిడిపివోలు పలువురు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.
ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో బుగ్గపల్లితాండవాసుల ఆత్మీయ సమావేశం.



ఉదయం న్యూస్ వనపర్తి

పలు తండా సమస్యలపై విజ్ఞప్తి.తాండా సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాజీ మంత్రి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హామీ. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తండా ప్రజలు,యువకులు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని హైదరాబాద్ వారి నివాసంలో కలసి తమ తండా సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన నిరంజన్ రెడ్డి త్వరలో బుగ్గపల్లి తాండాను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారితో కలసి అల్పాహారం తీసుకుని ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి నీ కలసిన వారిలో గోపాల్ నాయక్,లాలూ నాయక్,నాను నాయక్,మల్లేష్ నాయక్, వెంకటయ్య,కిషన్ నాయక్,రమేష్ నాయక్,రమేష్ నాయక్,లక్మన్ నాయక్,మోహన్ నాయక్,మల్లేష్,తిరుపతి ఉన్నారు.

## అనారోగ్యంతో టిడిపి సీనియర్ నాయకులు అప్పా సుగుణాకర్ మృతి

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అప్పా సుగుణాకర్ అనారోగ్య కారణంగా శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచినట్లు ఉప్పర్లపల్లె సొసైటీ అప్పా వేణుగోపాల్ మరియు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.అనారోగ్య కారణంగా హైదరాబాదు నందు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోని వస్తుండగా దారి మధ్యలో తుది శ్వాస విడిచినట్లు వారు కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఈయన మరణ వార్త విని కేడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ రామచంద్రా రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,మద్దికేర మాజీ జెడ్పిటిసి పురుషోత్తం చౌదరి, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అప్పా సుగుణాకర్ మృతదేహానికి నియోజకవర్గ పరిధిలోని గల పలువురు రాజకీయ నాయకులు మరియు అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఉప్పర్లపల్లె గ్రామ ప్రజలు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నెహ్రూ జన్మ దినోత్సవ వేడుక

ఉదయం న్యూస్ చాగలమర్రి



అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా నెహ్రూ గారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, వారిని నేడు సంరక్షిస్తే రేపటి దేశం బాగుంటుంది. చిన్నారుల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే దేశ భవిష్యత్తుపై చింత అక్కర్లేదు. అభం శుభం తెలియని బాలలకు బంగారు బాట పరవాలని నెహ్రూ గారు కలలు కన్నారని తెలిపారు. అందుకే నెహ్రూ ఆశయాలను ఆదర్శాలను స్మరించుకుంటూ పిల్లలంతా ఆయన అడుగు జాడల్లో నడవాలని నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఇలా పిల్లలతో చాచా నెహ్రూకు ఉన్న అనుబంధం గురించి ఎన్ని విషయాలైనా చెప్పవచ్చు. పిల్లలకు ఎంతో ఇష్టమైన నెహ్రూ మే 27, 1964 న కన్నుమూశారు. చిన్నారుల పట్ల ఆయనకు ఉన్న ప్రేమానురాగాలను గుర్తు చేసుకోవడానికి ఆయన పుట్టిన రోజైన నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని వివరించారు.

## సుభాష్ రోడ్ నుంచి చేపల మార్కెట్ వరకు ఉన్న రహదారి

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ శరత్ కుమార్ గారిని కలిసి, అవసరమైన చర్యలపై చర్చించారు. మున్సిపల్ శాఖ మరియు ట్రాఫిక్ శాఖ కలిసి సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.అంతేకాక, సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రహదారి పై ఉన్న అన్ని విధాలా శాశ్వత మరియు తాత్కాలిక ఆక్రమణలను తొలగించే కార్యచరణను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.ఎసిపి సుమన్ కుమార్ వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ..సోమవారం లోపు తమ ఆక్రమణలను పూర్తిగా తొలగించి సహకరించాలని, ప్రజలకు, వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ఫుట్పాత్లను వ్యాపార సామగ్రితో ఆక్రమించడం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు. అదేవిధంగా త్వరలో వ్యాపారులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.వ్యాపారులు రహదారి మీద సామగ్రిని ఉంచడం, ఫుట్పాత్లను ఆక్రమించడం తక్షణమే నిలిపివేయాలని కోరారు. ప్రజల రవాణా సౌకర్యం కోసం అక్రమ ఆక్రమణల తొలగింపు అత్యవసరమని వివరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రజా వైద్యుడు, ప్రజల మనిషి : డా.బాలకృష్ణయ్య. కొన్ని జీవితాలు కాలరేఖపై చెరగని ముద్ర వేస్తాయి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



డాక్టర్ బాలకృష్ణయ్య అలాంటి మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆయన కేవలం వైద్యుడిగా మాత్రమే కాదు, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, అలుపెరుగని ప్రజా నాయకుడిగా, సుదీర్ఘ కాలం పాటు నిస్వార్థ సేవ చేసి వనపర్తి చరిత్రను 'డాక్టర్ బాలకృష్ణయ్య శకం'గా మార్చి, అపారమైన ప్రజాభిమానాన్ని చూరగొన్నారువనపర్తి తాలూకాలో తొలి MBBS డాక్టర్డాక్టర్ బాలకృష్ణయ్య 1924 నవంబర్ 15న వనపర్తి పట్టణంలో శ్రీ మహాదేవయ్య, శ్రీమతి సంజమ్మ దంపతులకు జన్మించారు. వారి ప్రాథమిక విద్యాభ్యాసం వనపర్తిలోనే సాగింది. ఉన్నత చదువులకై హైదరాబాద్‌కు వెళ్లి, సిటీ కాలేజీలో FA పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1955లో MBBS పట్టా పొందారు. వనపర్తి తాలూకాలో మొట్టమొదటి MBBS డాక్టర్‌గా ఆయన పేరు చరిత్రలో నిలిచింది. విద్యార్థి దశ నుంచే సమాజంపై, ముఖ్యంగా పేద వర్గాలపై విద్య ప్రభావం ఎంతటిదో గుర్తించి, తన సాటి బీద విద్యార్థులకు సాయంకాలం పాఠాలు చెప్పేవారు.

స్వాతంత్ర్య సమరయోధుడు - సంఘ సంస్కర్త

నిజాం నిరంకుశ పాలన, ఫ్యూడల్ వ్యవస్థ కొనసాగుతున్న రోజుల్లోనే బాలకృష్ణయ్య ని మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి ప్రముఖుల స్ఫూర్తి ప్రభావితం చేసింది. దీంతో ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మొదలుపెట్టి, వనపర్తి కమాన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కర్నూలు కాలువ బుగ్గ ట్రైనింగ్ క్యాంప్‌లో సైనిక శిక్షణ కూడా పొందారు. 1947 ఆగస్టు 15న వనపర్తిలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసినందుకు నాలుగు నెలల జైలు శిక్ష అనుభవించారు.

సంఘ సంస్కర్తగా ఆయన సేవలు అనిర్వచనీయం. ఆయన సోషలిస్టు భావజాలాన్ని నమ్మి, అన్ని వర్గాల ప్రజల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా, హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించిన గొప్ప సంస్కర్తగా చరిత్రలో నిలిచారు.

ప్రజా వైద్యుడు - మానవతావాది

డాక్టర్ బాలకృష్ణయ్య ది 50 ఏళ్ల నిస్వార్థ వైద్య సేవ. తన గురువు హోమియోపతి వైద్యులు పద్మనాభయ్య ని ఆదర్శంగా తీసుకుని, నయా పైసా ఫీజు తీసుకోకుండా వైద్య సేవలు ప్రారంభించారు. కేవలం వనపర్తికే పరిమితం కాకుండా, యావత్ పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్యం అందించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా, తన అనుభవం, "హస్తవాసి"తోనే ఎంతటి తీవ్రమైన రోగాన్నైనా నయం చేయగల నైపుణ్యం ఆయన సొంతం. ఎందరో డాక్టర్లు నయం చేయలేని రోగాలను తన వైద్యంతో నయం చేసి, కొన్ని లక్షల మందికి ప్రాణభిక్ష పెట్టిన అపర ధన్వంతరిగా ఆయన కీర్తి పొందారు.

వైద్య వృత్తిలో ఆయన ఆచరించిన కొత్త పద్ధతి నేటికీ ఆదర్శప్రాయమే: "రోగి వైద్యుని వద్దకు కాకుండా, వైద్యుడు రోగి వద్దకే వెళ్ళాలి." ఈ నినాదాన్ని ఆచరిస్తూ, రోగులు ఆసుపత్రిలో వేచి ఉండటం అనే పద్ధతికి స్వస్తి పలికి, వైద్యుడై తానే స్వయంగా రోగుల ఇళ్లకు వెళ్లి సేవ చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన నిరుపేద రోగులను స్వయంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఆపదలో ఉన్నప్పుడు, తనను చంపడానికి కుట్ర పన్నిన ప్రత్యర్థి కుటుంబ సభ్యులకు సైతం వైద్యం చేసి, వృత్తి ధర్మాన్ని, మానవతా విలువలను చాటిచెప్పారు.

మున్సిపల్ చైర్మన్‌గా వనపర్తి పట్టణాభివృద్ధికి సారథి

డాక్టర్ బాలకృష్ణయ్య 1957లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి, రాచరికపు పెత్తనాన్ని ఎదుర్కొన్నారు. 1962లో "పట్టణాభివృద్ధి సమితి"ని స్థాపించి, పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పట్టణాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మొత్తం 15 వార్డుల్లో విజయం సాధించడం, రాచరిక వ్యవస్థపై సాధించిన తొలి చారిత్రక విజయంగా నమోదైంది.

పట్టణాభివృద్ధి సమితి తరపున మున్సిపల్ చైర్మన్ గా , గ్రామ సర్పంచ్ గా రెండు దశబ్దాల పాటు కొనసాగి ఆయన వనపర్తి పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారు: వనపర్తి పట్టణానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి పలు ఉద్యమాలను, నిరాహారదీక్షలను చేపట్టి ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ 1966 నాటికి పట్టణానికి విద్యుత్ వెలుగులు తీసుకొచ్చారు.

మహిళల నీటి కష్టాలను గమనించి, మంచినీటిని పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి పథకాన్ని రూపొందించి, అమలు చేయించారు. ఈ చర్యలు వనపర్తి ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయి.

ఎమ్మెల్యేగా విద్యాపర్తి రూపశిల్పి

1982లో ఎన్టీఆర్ ఆహ్వానంతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, 1983, 1985లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సేవలో శిఖరాన్ని చేరుకున్నారు. ఆయన చేసిన అతిపెద్ద అభివృద్ధి పని, ప్రైవేట్ యాజమాన్యం నుండి ఆర్.ఎల్.డి. డిగ్రీ కళాశాలను 1984లో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం.విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల ను హైస్కూల్ స్థాయికి పెంచారు. మండల వ్యవస్థ ఏర్పడిన తరువాత, మండలానికొకటి చొప్పున జూనియర్ కళాశాలలలతో పాటు మహిళా డిగ్రీ కళాశాలసాధించి మహిళా విద్యా వ్యాప్తికి కృషి చేసారు. "అంజ్‌మన్ తర్‌ఖీ"కి అధ్యక్షులుగా కొనసాగుతూ ఉర్దూ మీడియం పాఠశాలలను ఏర్పాటు చేసారు. నెలకొల్పారు. ఈ సుదీర్ఘ కృషి ఫలితంగానే నేడు వనపర్తికి 'విద్యాపర్తి' గా విశిష్ట గుర్తింపు లభించింది.

డా.బాలకృష్ణయ్యగారు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా, ఆర్టీసీ డివిజన్ చైర్మన్ గా, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుని గా పదవులు నిర్వహించి కొన్ని వేల మంది నిరుపేద నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు.

సాహితీ పోషణ - అంతర్జాతీయ దృష్టి

డాక్టర్ బాలకృష్ణయ్య ప్రియుడు. ముఖ్యంగా మహాకవి శ్రీశ్రీ సాహిత్యం అంటే ఆయనకు ఎంతో ఇష్టం. 1974లో శ్రీశ్రీతో పాటు ప్రముఖ కవులైన వరవరరావు, జ్వాలాముఖి వంటి విప్లవ కవులతో వనపర్తిలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. 1982లో శ్రీశ్రీ ఇల్లు వేలంపాటకు గురవుతుండగా తెలుసుకుని, దాదాపు పదివేల మందితో సన్మాన కార్యక్రమం నిర్వహించి విరాళాలు సేకరించి రూ.25 వేల చెక్కును అందజేసి, మహాకవిని ఆదుకున్నారు. కష్టకాలంలో వనపర్తి ప్రజలు చూపిన ఈ సహృదయ సన్మానం 'నోబుల్ బహుమతికన్నా గొప్పది' అని శ్రీశ్రీ ఆనాడు పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాల పట్ల ఆసక్తితో భారత-చైనా మిత్రమండలిలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై, 1982లో చైనా పర్యటన చేసారు. ఈ పర్యాటన సమానతా సమాజం పట్ల ఆయన నిబద్ధతను మరింత పెంచింది.

అరుదైన గౌరవంవైద్య వృత్తిని ఒక వ్యాపారంగా కాక, గొప్ప సేవా మార్గంగా పరిగణించిన డాక్టర్ బాలకృష్ణయ్యగారు ప్రజా వైద్యునిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. ఆయన వారసత్వానికి అత్యున్నత నివాళిగా, ఆయన కుటుంబ సభ్యులు మరియు వనపర్తి ప్రజల ఆకాంక్ష మేరకు, వనపర్తిలో నిర్మాణంలో ఉన్న 501 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య గారి పేరును పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం. ఇది ఆ మహనీయుడికి అత్యున్నత నివాళి మాత్రమే కాదు, ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు వైద్య సేవల్లో స్ఫూర్తిగా నిలవడానికి గుర్తుగా ఉంటుంది.

# అంతరపంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. ఏడిఏ



**ఉదయం న్యూస్. సి బెళగల్. నవంబర్ 14**

సి .బెళగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన ఆత్మ వారి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ సబ్ డివిజన్ ఏడిఏ ఎన్.సాలు రెడ్డి మరియు వై.అర్ణ పూర్ణ హాజరు అయ్యారు. ఏడిఏ సాలు రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్నా పంటలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను సస్య రక్షణ పద్ధతులను ఏడిఏ మాట్లాడుతూ మినుము పంటలో సస్యరక్షణ చర్యలు మరియు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని అదేవిధంగా మినుము పంట 90 రోజుల కాలవ్యవధిలో ఉంటుందని తెలిపారు. అధిక దిగుబడి నిచ్చే రకాలను %ు%- 9 , అంకుర్ విత్తనాలు రైతులు ఎంపిక చేసుకొని అధిక దిగుబడును సాధించాలని తెలిపారు. మినుములో ముఖ్యంగా ఆకుమాడు తెగులు లేదా తలమాడు తెగులు సోకుతుంది అని మినుములో ఎల్లో మోజాయిక్ వైరస్ తెగులు ఆశిస్తుందనిదీని నివారణకు ఎసిఫేట్ 0.1 గ్రామ్ లేదా పిప్రోనిల్ 2 ఎం .ఎల్ లేదా డైమిథియేట్ 2 ఎం ఎల్ పిచికార్ చేసుకోవాలని తెలిపారు. బెట్ట పరిస్థితిలో 19.19.19 లేదా 13.0.45. సూక్ష్మ దాతు ఎరువులను పిచికారి చేసుకోవా లోముఖ్యంగా వైరస్ తెగులుకు ఎటువంటి మందు లేదు దానికి నివారణగా తామర పురుగులను నివారించుకోవడం వల్ల అక్కడక్కడ లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కొంతవరకు నియంత్రించవచ్చని ఏడీఏ తెలిపారు. రైతు శిక్షణా కేంద్రం వారు ఆత్మ వారి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ వై.అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు అతీతంగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని దీనివల్ల మొక్కలు ఎండిపోకుండా తెగుళ్లను తట్టుకొని . ప్రస్తుతం రబీ సీజన్లో అత్యధికంగా మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు కావున మొదటగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. అంతర పంటలు మరియు కంచ పంట, ఎర పంటలను వేసుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్నలో ప్రస్తుతం కత్తెర పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఒక లీటర్ నీటికి ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.6 గ్రాముల మరియు

స్పైనోసాడ్ 0.3 %ఎశ్రీ% కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. పత్తి సాగు చేస్తున్నటువంటి రైతులు కచ్చితంగా అంతర పంటలు కంది వేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఎకరంనకు పది నుంచి 15 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకొని వాటి ఉధృతిని గమనించి దానిని బట్టి తగిన మందులు అసిస్టామా ప్రైడ్ 0.3 గ్రాములు మరియు తయో మిథాగ్జామ్ 0.5 గ్రాముల లీటర్ నీటికి కలుపుకొనిపిచికారి చేసుకోవాలని సూచించారు. వరి పంటను కూడా పరిశీలిం చి ఉల్లికోడు ఆశించిందని దీని నివారణకు నాటిన పది నుంచి 10 నుంచి 15 రోజుల కాలవ్యవధిలో కార్బో ఫ్యూజిరాన్ 3 జి 10 కేజీల గుళికలను లేదా పిప్రోనిల్ 2.0 ఎం ఎల్, లేదా ఫ్లూబెండమైడ్ 48 ఎస్ 0.1 ఎం ఎల్ పిచికారి చేసుకోవాలి అన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు , కష్టపడిన వారికి టీడీపీలో సముచిత స్థానం



### మండల , క్లస్టర్ ,యూనిట్ , గ్రామ బూతు కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో బద్వేలు టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

. తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పార్టీలో ఎల్లప్పుడూ సముచితమైన గుర్తింపు లభిస్తుందని బద్వేలు టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి స్పష్టం చేశారు. బద్వేలు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదీ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల టీడీపీ అధికారం లోకి రావడానికి పార్టీ అమలు చేసిన (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. "క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ వ్యవస్థ చాలా బాగా పని చేసిందని. పార్టీ కోసం రోజువారీగా కష్టపడిన నిజమైన యోధులు ఈరోజు ఇక్కడ ప్రమాణస్వీకారం చేస్తున్నారని. ఇది కేవలం పదవి కాదు, పార్టీ పట్ల వారి నిబద్ధతకు దక్కిన గౌరవం" అని అన్నారు . పదవులు దక్కిన వారికే కాకుండా, పదవులు రాని కార్యకర్తలకు కూడా కీలక సందేశం అందించారు. "ఎవరికి పదవులు వచ్చినా,

రాకపోయినా ఎవరూ నిరాశ పడకూడదని . పార్టీలో అందరూ సమానమే. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. మనందరి లక్ష్యం ఒకటే రాష్ట్రాభివృద్ధి పార్టీ బలోపేతం" అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త సహకారం పార్టీకి అత్యంత ముఖ్యమని తెలిపారు . అలాగే కార్యకర్తలందరూ తమ భేదాభిప్రాయాలను పక్కన పెట్టి, రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం కావాలని వారు సూచించారు. "మన ముందున్న తక్షణ లక్ష్యం రాబోయే స్థానిక ఎన్నికలన్నారు . టౌన్ ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో మన అభ్యర్థులను గెలిపించడానికి అందరూ కలసికట్టుగా, సమన్వయంతో కృషి చేయాలని. స్థానిక ఎన్నికల్లో మన విజయం, భవిష్యత్తులో పార్టీకి మరింత బలాన్నిస్తుంది" అని దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ కమిటీ సభ్యుల చేత పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పలువురు సీనియర్ యువ టీడీపీ నాయకులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణరావపేట మండలంలో

**జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటనలు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం అన్నం, టమాటా పప్పు, సాంబారు, గుడ్డు వండినట్లుగా వంట సిబ్బంది తెలపగా ఆహార పదార్థాలను తనికి చేశారు. కూర నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు తయారుచేయాలనీ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ పర్యవేక్షణ చెయ్యాలని ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అన్నం తినేముందు విద్యార్థులు ప్రార్థన చేయించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులతో పలకరిస్తూ కడుపునిండా తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పారవేయ్యకుండా మొత్తం తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ఆరోగ్యం గా ఉండి చదువుకోడానికి వీలుగా ఉంటుందని సూచించారు.





మండలంలోని జక్కాపూర్ గ్రామంలోగల ఐకేపి సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం తనికి చేశారు. తేమశాతం రాగానే వెంటనే గన్నీలలో నింపి లారీలలో లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది నీ ఆదేశించారు. రోజు రెండు లారీల చొప్పున రామంచ గ్రామ హనుమాన్ మిల్ కు ధాన్యం పంపిస్తున్నామని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని కొనుగోలులో జాప్యం కాకుండా చూసుకోవాలి సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి డ్రై డే కి వెళ్ళారని ఇతర సిబ్బంది సునీత, సుధారాణి ఫీల్డ్ కి వెళ్లినట్లుగా సిబ్బంది తెలపగా ఆరా తీయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఏదో మొక్కుబడిగా ఓ పి రిజిస్టర్ రాస్తూ, ఫీల్డ్, మీటింగ్స్ పేరుతో విధులు నిర్వహించని యెడల కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వడం కోసం తరుచు పి ఎచ్ సి నీ పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

# బ్లూ కోల్ట్స్ విభాగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు.!

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు ప్రజలతో పెంపొందుతున్న సత్సంబంధాలు..

మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవి.

పోలీసులకు సహకరిస్తున్న అన్నీ వర్గాల ప్రజలు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.

నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమీషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమీషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది.

ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి కమ్యూనిటీ మీటింగ్స్, ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే గోల్డెన్ అవర్ లో, 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు కమీషనరేట్ వ్యాప్తంగా




పోలీసులు తీసుకుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు.

అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించాలని ప్రస్తుత పోలీసుకమీషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు.

ఉదయం


# ఘనంగా ప్రాథమిక సహకార సంఘం వారోత్సవాలు

**మారెళ్ళ అశోక సొసైటీ నందు ఘనంగా సహకారం సంఘం వారోత్సవాలు.**

**సహకార సంఘం వారోత్సవాలను ప్రారంభించిన సొసైటీ అధ్యక్షులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 72వ సహకార సంఘం వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవంబర్ 14 నుండి 20 తేది వరకు అన్ని సహకార సంఘాల యందు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సొసైటీ అధ్యక్షులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు రాంపల్లి శ్రీనివాసులు,బొందిమడుగుల మోహన్ లు రైతుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి సహకార సంఘ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ వడ్డీలకే రైతులకు రుణాలు అందజేస్తున్నామని వారు తెలియజేశారు. సన్నకారు రైతులకు, పండ్ల తోట సాగు చేసే రైతులకు తక్కువ వడ్డీలకే రుణాలను అందజేస్తున్నామని వారు తెలియజేశారు. హార్టికల్చర్ మరియు ల్యాండ్ డెవలప్మెంట్ రైతులకు సుమారు నాలుగు కోట్ల వరకు రుణాలను మంజూరు చేసినట్లు వారు తెలియజేశారు. క్రాప్ లోన్ లను సక్రమంగా చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ సకాలంలో అందుతుందని వారు రైతులకు తెలియజేశారు. రైతులందరూ సక్రమంగా వడ్డీలను చెల్లించడం ద్వారా సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు,మాజీ సర్పంచ్ మసాలా శీను,మారెళ్ళ వెంకటరాముడు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ డి.రాముడు తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చదలవాడ ప్రజా వేదికకు విశేష స్పందన

## అక్కడికక్కడే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 14 :**



నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదిక ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు ఎమ్మెల్యే వద్దకు తరలివచ్చారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తమ ప్రజా సమస్యలను ఓపికతో విని, సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపిన చురుకైన వైఖరి, పట్టుదలతో కూడిన చర్యలు నియోజకవర్గంలో ప్రశంసలు పొందుతున్నాయి. "ప్రజల సమస్యలే నా ప్రధాన బాధ్యత" అని తన చర్యలతో నిరూపిస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు.

# రైతుల సేవలో యర్రగుంట్ల రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ బ్యాంక్

**ఉదయం న్యూస్ యర్రగుంట్ల**

శిరివెళ్ల యర్రగుంట్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో గల యర్రగుంట్ల రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ బ్రాంచి రైతుల సేవలో తరిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ కోట మధు పేర్కొన్నారు. సహకార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సొసైటీ బ్యాంక్ ఆవరణంలో సహకార జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ కోట మధు మాట్లాడుతూ రైతులు చిరు వ్యాపారులు ఉద్యోగులు నిరుద్యోగుల అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి యర్రగుంట్ల రైతు సేవా సహకార సంఘం ఎంతగానో తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు. తమ బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు గాని రుణాలు పొందిన వారు కానీ సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించడం వల్ల తమ బ్యాంక్ ప్రగతి పథంలో కొనసాగుతున్నదని అన్నారు. సహకార వారోత్సవాలలో భాగంగా తమ బ్యాంకులో ఆకర్షణీయమైన వడ్డీతో కూడిన డిపాజిట్ పథకం అందుబాటులో ఉన్నదని బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు సొసైటీ పరిధిలోని సభ్యులు సద్వినియోగం చేసుకొని ఫిక్స్ డిపాజిట్లు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ తపస్వి శ్రీరాములు మెంబర్ శీలం రామమోహన్ పూల హుస్సేన్ బాషా ఉద్యోగులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్: కాంగ్రెస్ కు కలిసొచ్చిన: ఎంఐఎం మద్దతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 16 ఏళ్లుగా గెలుపు కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ కు ఈ ఉపఎన్నిక కలిసి వచ్చింది. కాగా ఈసారి కాంగ్రెస్ కు అటు ఎంఐఎం తో పాటు టీ జె ఎస్, సిపిఐ, సిపిఎం సహా పలు పార్టీల నేతలు మద్దతు తెలిపారు. మద్దతు కూడగట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యహరించడంతో ఆ పార్టీలు ఉపఎన్నికలో పోటీ చేయకుండా కాంగ్రెస్ కు సపోర్ట్ చేశాయి. దీంతో అత్యధిక మెజార్టీతో హస్తం పార్టీ విజయం సాధించింది.

# డిపాజిట్ పోలేదు కేటీఆర్ ఆనందం!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచినా సరే కేటీఆర్ ఉత్సాహంగా ఉన్నారు. ఫలితం అధికారికంగా ప్రకటించక ముందే తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ పెట్టారు. తనలో నిరాశ ఎక్కడా కనిపించలేదు. అలా కనిపించకుండా ఆయన చూసుకున్నారని కూడా అనుకోలేరు. ఎందుకంటే ఆయన నిజంగానే సంతోషంగా ఉన్నారు. అందరికీ థ్యాంక్స్ చెప్పారు. కేటీఆర్ ఆనందం ఎందుకో ఆయన మాటల్లోనే స్పష్టం అయింది. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకున్నామని, ఓడిపోయినా 38 శాతం ఓట్లు వచ్చాయన్నారు. బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని గుర్తు చేశారు. అంటే తమ పార్టీ కరిగిపోతుందని..కనుమరుగు అయిపోతుందని ఇక ప్రచారం జరగదని..తామే ప్రత్యామ్నాయంగా ఉంటాయమన్న భరోసాకి ఆయన వచ్చారు. బీజేపీ ఎదగదని, తమ స్థానాన్ని ఆక్రమించదని ఆయనకు ధైర్యం వచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇతర చోట్లా ఉనికి కోల్పోతుంది కాబట్టి వచ్చే ఎన్నికల నాటికి తామే గెలుస్తామన్న నమ్మకాన్ని పెంచుకున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపఎన్నికలు జరిగితే ఒక్క చోట కూడా కాంగ్రెస్ గెలవలేదు సరి కదా..డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదు. కేటీఆర్ ఇదే గుర్తు చేసి..తమలో కూడా ఆ ధైర్యం ఉందని చెప్పుకున్నారు. ప్రధానప్రతిపక్షంగా తమ బాధ్యత ఇక ముందు కూడా నిర్వర్తిస్తామని ఆయన చెప్పారు. మాగంటి సునీత ఈ ఫలితంపై తీవ్రంగా స్పందించారు. ఇది అసలు గెలుపు కాదు అన్నారు. కానీ కేటీఆర్ మాత్రం ఓడిపోయినా పర్వాలేదు. ప్రత్యామ్నాయంగా ఉన్నామని సంతోషపడుతున్నారు.

# మండల అన్ని సచివాలయ కేంద్రాలలో వినతి పత్రాలు అందజేసిన అంగన్వాడి కార్యకర్తలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ CITU రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి మండలంలోని అన్ని సచివాలయాల్లో అంగన్వాడి ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించేందుకు మరియు బలోపేతం చేసేందుకు. ప్రభుత్వము అన్ని అంగన్వాడి స్కూల్ వచ్చే పిల్లలందరికీ తల్లికి వందనం అందించాలని, అదేవిధంగా యూనిఫాం షూస్ ఇవ్వాలని, ప్రీస్కూల్ మెటీరియల్ ఇవ్వాలని, ప్రీస్కూల్ మెనూ చార్జెస్ పెంచాలని, అంగన్వాడీ కార్యకర్తల పైన తీవ్ర మానసిక ఒత్తికి గురి చేస్తున్న యాపుల పని భారాన్ని తగ్గించి పిల్లలకు సమయం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అన్ని సచివాలయాల్లో లబ్ధిదారులతో కలిసి అంగన్వాడీ కార్యకర్తలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హరిత, ధనలక్ష్మి, నానమ్మ, అంకమ్మ, నాగమణి, ప్రభావతి, లక్ష్మీదేవి, సునీత, శిరీష, విజయ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కల్వకుంట్ల కవిత సంచలన ట్వీట్:



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓటమిపై సంచలన ట్వీట్ చేశారు. కర్మ ఈజ్ బ్యాక్, అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిని ఉద్దేశిస్తూ ఆమె వ్యాఖ్యానించారు. కవితను పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఆమె ఈ విధంగా పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన జనం బాటలోనూ ఆమె బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే కారు పార్టీ ఓటమికి కవిత ఎపిసోడ్ కూడా ఒక కారణమే చెప్పొచ్చు.

# బీహార్ ఫలితాలు మోడీ పనితీరుకు నిదర్శనం

**కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి**

**బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు**

న్యూఢిల్లీ:బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు. బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్‌జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్‌జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

# పదవ తరగతి 100 శాతం ఉత్తీర్ణత పై విద్యా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతపై జిల్లా మండల విద్యాశాఖాధికారులు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా లిసమీక్షించారుసమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమంత్ కుమార్, డెప్యూటీ డీఈఓలు, తదితరులు

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

న్యూఢిల్లీ: బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు.

# భారీగా పెరుగుతూ..స్వల్పంగా తగ్గిన బంగారం

హైదరాబాద్:దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కొలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవలి రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో రూ.1,83,000గా కొనసాగుతోంది.


# మంచాల అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మంచాల అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి అవినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువతలో మంచి నాయకత్వ గుణాలు ఉన్న అవినాష్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మంచాల విజయ భాస్కర్ రెడ్డి, గుడారవి, సాయి తేజ, హర్షద్, సాయి కుమార్, దీపక్, వెంకటేష్, శ్రీకాంత్, నరేంద్ర, ప్రహర్ష పలువురు పార్టీ నాయకులు, యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..




అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.

ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.




కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది. అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్ధ్యోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది. అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.









నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.

గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.

టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..

మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్తా తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్తా వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్తా తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.



పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి. అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...





ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.

మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాసలెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుంటున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకు నేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా





సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటీవ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాబులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు.

ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్తా రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.





# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..



అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రల తో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కునే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం




ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.



# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!





# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



# అందుకే వరుస సినిమాలు చేయలేదు..

అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్..: సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే. ఔత్సాహిక ఫిలింమేకర్స్ చూడాల్సిన బయోపిక్ అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్. ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్టు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది.




# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు. యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించు అని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున ఇటీవల తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు



భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్



ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్ నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,